నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 9 । ఏప్రిల్ । 2025 । పేజీలు : 19



బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠినంగా వ్యవహరిస్తాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

4 లో



# భారీ వర్షం
# పంటలు ఆగం





## ఈదురుగాలుల బీభత్సం.. దెబ్బతిన్న పంటలు

ములుగు రూరల్, ఏప్రిల్ 08 (మేజర్ న్యూస్ సూర్య) : సోమవారం రాత్రి వీచిన ఈదురుగాలులు రైతుల పాలిట శాపంగా మారింది. గాలి బీభత్సానికి ములుగు జిల్లాలో పంటలు దెబ్బతిని భారీగా నష్టం వాటిల్లింది. ములుగు మండల పరిధిలోని జాకారం, అబ్బాపురం గ్రామాల పరిధిలో రైతులు వేసిన మొక్కజొన్న, బొప్పాయి తోటలు ఈదురుగాలులకు పూర్తిగా నేలమట్టమయ్యాయి. చేతికివచ్చే దశలో ఉన్న మొక్క మిగతా 2లో..

## కదిలిస్తే.. కన్నీళ్లే...

వడగళ్ల వానతో బాధ్యిత కుటుంబాల్లో ఆవేదన

చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో మనోవేదనలో అన్నదాతలు

వరి, మిర్చి, మామిడి రైతుకు కోలుకోలేని నష్టం

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): మరికొద్ది రోజుల్లో పంట చేతికొచ్చి తమ కష్టాలు తీరుతాయని ఎదురుచూసిన అన్నదాతకు మిగతా 5లో..



## జై శ్రీరామ్...జై హనుమాన్

హనుమాన్ మాలాధారణ కోసం పోటెత్తిన స్వాములు

3 లో





గుంట భూమి కబ్జాకు పాల్పడినట్లు నిరూపిస్తే

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

తనపై చేస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్న

బిఆర్ఎస్ పార్టీ దిన పత్రిక,టీవీ ఛానల్ ఆధారాలు లేకుండా అసత్యాలు ప్రచారం చేస్తోంది

నిజా నిజాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేయడం బాధాకరం

పల్లా రాజేశ్వర్ రెడ్డి,రాజయ్య లు సాక్ష్యాలు,

ఆధారాలతో నిరూపిస్తే వాళ్ల ఇళ్లల్లో గులాంగా పని చేస్తా

నిరూపించలేకపోతే వాళ్లు నా ఇంట్లో గులాంగా పని చేయాలి

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2 లో

## బస్టాండ్ రోడ్డుకు మరమ్మతులు

లీకేజీ పైపు తొలగింపు ... గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనులు

సూర్య కథనానికి స్పందన



2 లో

ప్రజల్లో మావోయిస్టులకు

## ఆదరణ కరువైంది

జిల్లా ఎస్పీ శబరిష్ వెల్లడి



4 లో

## అదుపు తప్పి డబుల్ డెక్కర్ బస్సు బోల్తా

ఆరుగురికి గాయాలు



2 లో

# గుంట భూమి కబ్జాకు పాల్పడినట్లు నిరూపిస్తే

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

తెలంగాణ పౌరుషం ఉంటే, వాళ్ల ఒంట్లో చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి

తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటా

ఫారెస్ట్ భూములను కాపాడుతా

పట్టా భూములు కలిగిన రైతులకు న్యాయం చేస్తా

దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తా

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హన్మకొండ ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నాపై చేస్తున్న భూ కబ్జా ఆరోపణలను సాక్ష్యాదారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తానని, నిరూపించలేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు.మీలో నిజంగా తెలంగాణ పౌరుషం ఉంటే, మీ ఒంట్లో చీము, నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు.హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత మూడు,నాలుగు రోజులుగా బిఆరఎస్ పార్టీ దిన పత్రికలో, టీవీ ఛానల్ లో వచ్చిన వార్త కథనాలు, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అటవీ భూముల ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మసాగర్ మండలం దేవునూర్, ముప్పారం, నారాయణగి గ్రామాలకు చెందిన రైతులు నన్ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టా భూములను అటవీ శాఖ ఆక్రమణపై రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలిసి రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖలతో జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్ధారించి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ వారు జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వే రిపోర్ట్ లో 23మంది రైతులకు సంబందించిన 43.38 ఎకరాల భూమి పట్టా భూమి ఉంది అని తేలింది. అటవీ శాఖ డ్రాఫ్ట్ లో లేని ఈ భూమి పట్టా భూమి అని నిర్ధారించారు. ఈ 23మంది రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ బుక్ లు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి ద్వారా జారీ చేసిన పట్టా పాస్ బుక్ లు కూడా ఇచ్చారని, 2017 నుండి ఈ 23 మంది రైతులకు రైతు బందు ద్వారా ఆర్థిక సహాయం కూడా అందుతున్నట్లు వెల్లడించారు.అటవీ శాఖ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రపోజల్ ప్రకారం 3 వేల 750 ఎకరాలు ఉండాల్సిన అటవీ భూమికి జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 3 వేల 955 ఎకరాలు అటవీ శాఖ అధీనంలో ఉంది. దీనిని బట్టి రైతుల పట్టా భూములను కూడా అటవీ శాఖ తమ అధినంలో పెట్టుకొని ఇవి కూడా అటవీ భూములే అని బుకాయిస్తోంది. రైతులు వారి పట్టా భూములలో పంటలు వేసుకుంటే పంటలకు నష్టం కలిగించడమే కాకుండా హద్దులను చేరిపేస్తున్నారని, పట్టాదారులైన రైతుల పైన కేసులు పెడుతున్నట్లు తెలిపారు. న్యాయ పరంగా, చట్ట పరంగా హక్కులు కలిగిన రైతుల పక్షాన నేను మాట్లాడుతున్నాని వాళ్ళ ప్రతినిధిగా రైతులకు న్యాయం చేయాలన్నదే నా ప్రయత్నమని తెలిపారు.30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఒక గుంట భూమి కూడా కబ్జాకు పాల్పడలేదని ఈ రోజు వరకు కూడా ఒక ఆరోపణ లేదు, ఒక పోలీస్ కేసు లేదని స్పష్టం చేశారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని వారు నాపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, రాజయ్య గారు ఇద్దరు అక్కడికి వెళ్లి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి మీడియా ముందే వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన నేను సహకరించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్తానని స్పష్టం చేశారు.పట్టాదారులైన రైతులకు న్యాయం చేయడంతో పాటు అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందని అన్నారు. అటవీ భూములను పరిరక్షించడానికి దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే కూడా ఆధ్వర్యంలో డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. పట్టా భూములు కలిగిన రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవడతో పాటు అటవీ భూమిని కాపాడుతనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్ రోడ్డుకు మరమ్మతులు

### సూర్య కథనానికి స్పందన

గణపురం రూరల్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: గణపురం బస్టాండు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. మంగళవారం సూర్య జిల్లా పేజీలో బస్టాండ్ రోడ్డు బురదమయం అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించి పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది జెసిబి సహాయంతో సిసి రోడ్డుపై తవ్వకాలు చేపట్టారు. రోడ్డు కింది భాగంలో పగిలిన పైప్ లైన్ కు మరమ్మతులు చేశారు. రోడ్డు లోపల నల్లా పైపు పగిలిపోవడంతో రోడ్డు పైనుండి లీకేజీ నీరు ప్రవహిస్తుంది. మంగళవారం చేపట్టిన మరమ్మతు పనులతో లీకేజీ నిలిచిపోయింది. లీకేజీగా ఉన్న పైపును పంచాయతీ సిబ్బంది పూర్తిగా డమ్మీ చేశారు.

# భారీ వర్షం పంటలు ఆగం

మొదటి పేజీ తరువాయి..

జొన్నపంట పూర్తిగా పడిపోయిందని, మూడు నెలల కష్టం నేలపాలయ్యిందని రైతులు దేవునూరి రమేష్, ఊర్ల చంద్రసేనలు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా జాకారం గ్రామానికి చెందిన కూడె రాజు మూడెకరాల్లో బొప్పాయి తోట వేయగా ఈదురుగాలులకు చెట్లు విరిగి పడిపోయాయి. ఒక్కసారి వేసిన బొప్పాయిపంట సాగు రెండు సంవత్సరాలు ఉంటుందని, పంట వేసిన





మొదటి సంవత్సరం మొదటి పంట దిగుబడి మంచిగా ఉంటుందని ఆశపడ్డానని, ప్రతీ చెట్టుకు కాయలు కూడా చాలా కాసాయని, కాయలు పాలుపోసుకుంటున్న దశలోనే తనకు కోలుకోలేని దెబ్బ తగిలిందని రైతు కూడె రాజు ఆవేదన చెందాడు. సుమారు 200 పైగా చెట్లు పూర్తిగా పడిపోయాయని, ఈదురుగాలులతో తనకు సుమారు 2 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు తెలుపాడు. పకృతి బీభత్సంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# జై శ్రీరామ్...జై హనుమాన్



## ఊకల్ నాగేంద్రుడికి ప్రత్యేక అలంకరణ

గీసుగొండ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లాలోని ప్రసిద్ధమైన ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశి ఆశ్లేష నక్షత్రం సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష సర్ప సూక్త అభిషేకం,అలంకరణ చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులు మాట్లాడుతూ ఆశ్లేష నక్షత్రం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేసిన వారికి అనుగ్రహం,వివాహ,సంతాన సౌభాగ్యం కలుగుతాయని అన్నారు.ప్రతి మంగళవారం స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, అర్చనలు,అభిషేకాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా విజయచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గీసుగొండ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని ఊకల్ హవేలి గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆయన సతీ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గీసుగొండ మండల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ముల్క ప్రసాద్,జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,ఏడాకుల రాజిరెడ్డి,మోలుగురి శ్రీనివాస్,ఉట్ల రాసుదరెడ్డి,మరిపూడి రోశయ్య,ఆరకట్ల ప్రవీణ్, గడ్డమీది బాలరాజు, బూరుగుల యుగేందర్,కక్కెర్ల శ్రీనివాస్,కోట శివకుమార్,అల్లం కేదారి, గటికే నాగరాజు,మాడిషెట్టి రాము,చిలువేరి యాదగిరి, మండల శ్రీను, తాళ్లపెల్లి కుమార్, గదం లక్ష్మయ్య, కొమురయ్య ,సింగిరెడ్డి అనిల్, కన్నె నాగరాజు, జక్క చెరాలు, అవనిగంటి సత్తిష్,ముకుందాం తదితరులు పాల్గొన్నారు.

## విజయచందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ల్యాదేల్ల ప్రభాకర్



గీసుకొండ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ (సూర్య): రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా 15వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ల్యాదెల్ల ప్రభాకర్ డాక్టర్ విజయ చందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో,వైద్య వృత్తిలో ఎంతోమందికి సహాయం చేస్తున్న ప్రజా నాయకుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు శివకుమార్,జిల్లా కోకన్వీనర్ బిల్ల రమేష్, నారెడ్ల రాములు,గుండెబోయిన రంజిత్,బందెల రేణుక ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### హనుమాన్ మాలాధారణ కోసం పోటెత్తిన స్వాములు

### పంచముఖ ఆలయం కాషాయమయం

### ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి తరలివచ్చిన హనుమాన్ స్వాములు

గీసుగొండ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ (సూర్య) ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ...ఓం శ్రీహనుమ జయ హనుమ జయ జయ హనుమ



నామస్మరణలతో పంచముఖ ఆలయం మారుమోగింది.జిల్లాలోనే ప్రసిద్ధమైన గీసుగొండ మండలం కొనయమాకుల వద్ద నున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం హనుమాన్ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని 41 రోజుల మండల దీక్షలు స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ హనుమాన్ స్వాములకు మాలధారణ చేశారు. అంజన్న దీక్షాపరుల సంకీర్తనలతో స్వామి పరిసరాలు భక్తి పారవశ్యంతో పులకించాయి.భక్తులు శ్రీరామ భక్తుడు హనుమంతుడిని తమ సంకీర్తనలతో కొలిచారు.అంజన్న దీక్షాపరులతో పంచముఖ ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రం మంగళవారం కాషాయవర్ణాన్ని పులుముకుంది. స్వామికి పాలు,పంచామృతాలతో అభిషేకాలు,ఆకు పూజలుచేసి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో అంజన్న దీక్షాపరులు



ఆలయానికి తరలివచ్చారు.కాగా ఆలయంలో 40 రోజులపాటు మూల మంత్రం హోమం జరుగుతుందని, మూల మంత్ర హోమంలో పాల్గొంటే ఎలాంటి దోషాలైనా తొలగిపోతాయని అర్చకులు అయ్యప్ప శర్మ తెలిపారు. ఆలయ ఆలయానికి వచ్చే హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్ తెలిపారు.





## అకాల వర్షం కారణంగా కూలిన ఇండ్లను పరిశీలించిన తహసిల్దారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

తాడ్వాయి ఏప్రిల్ 8మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఇంది రానగర్, మేడారం, గ్రామాలలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా సుడిగాలి వలన ఇండ్ల పై కప్పులు (రేకులు ) ఎగిరిపోగా వారి కుటుంబాలను స్థానిక తాసిల్దార్ సురేష్ బాబు,ఎంపిడిఓ సుమనావాని, ఎంఆవో కేశవరావు,ఎంపివో శ్రీధర్ రావు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు మాట్లాడుతూ నిన్న కురిసిన వడగండ్ల వర్షాల కారణంగా సుడిగాలి వలన ఇంటి పై కప్పులు ఎగిరిపోయిన వారందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.మంత్రి వర్యులు సీతక్క ఇండ్లు ధ్వంసం అయిన వారి జాబితాను పంపించాలని అధికారులకు ఆదేశాలు జారీ అని అన్నారు. నష్ట పోయిన పంట రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తడిచిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరూ అధైర్య పడద్దు అని రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటేల్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్స సునీల్ దొర,గ్రామ కమిటి అధ్యక్షుల పాక రాజేందర్ , మండల నాయకులు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్08,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని 6 వ వార్డులో అనారోగ్య కారణాలతో కొలిపాక శోభ మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఇవే కాకుండా గతం నుంచి ఇప్పటి వరకు పలు బాధిత కుటుంబాలకు బియ్యం అందజేస్తూ రాజనారాయన మానవత్వాన్ని చాటుతు న్నారు. అదేవిధంగా మాజీ వార్డ్ సభ్యుడు కొలిపాక వేణు కూడా 25 కేజీ ల బి య్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందుల రాజు, గట్టు విన య్, రెండ్ల రాజు, నాయి బ్రాహ్మణ సంఘం కుల పెద్దమనుషులు పాల్గొన్నారు.

## గణపురం మోడల్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

గణపురం రూరల్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో మంగళవారంఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం లో భాగంగా దేశభక్తి నీ పెంపొందించడానికి విద్యార్థుల్లో ఐక్యత




పెంచడానికి హర్యానా రాష్ట్ర వంటలు, సంస్కృతిక కార్యక్రమాలు, పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి టి జి ఎం ఎస్ ఎడ్లపల్లి ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠినంగా వ్యహరిస్తాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి ఏప్రిల్ 08 మేజర్ న్యూస్: ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో యువత బెట్టింగ్లపై ప్రజలకు అవగాహన కల్పించడం లో భాగం గా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకట న చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదిం చా లనే ఆలోచనతో యువత అధిక ంగా క్రికెట్ బెట్టింగ్ యాప్ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువైందన్నారు. తద్వారా మోసగాళ్ల మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితులై సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ తో పాటు, ఇతరత్రా బెట్టింగ్ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోతున్నారని చెప్పారు. కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయిందని ఇది దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్ఫోర్స్తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతుందని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు కేసుల్లో తొమ్మిది మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు వచ్చినట్టు చెప్పారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలోవరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణి కుమార్ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని, ఇకపై ఎవరైన బెట్టింగ్లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఎవరైన బెట్టింగ్లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడించారు.

## అదుపు తప్పి డబుల్ డెక్కర్ బస్సు బోల్తా ఆరుగురికి గాయాలు

హసన్పర్తి, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ (సూర్య): డబుల్ డెక్కర్ ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం చింతగట్టు ఓ.ఆర్.ఆర్ బ్రిడ్జి కింద అదుపుతప్పి బొల్తా పడింది. కేయూ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ డిపోకు చెందిన టీఎస్ 09 జెడ్ 8057 నంబర్ గల లహరి ఏసీ బస్సు ఒంగోలు నుంచి ప్రయాణికులతో ఆదిలాబాద్ కు వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున చింతగట్టు ఓ.ఆర్.ఆర్ బ్రిడ్జి వద్దకు వచ్చింది. అదే సమయంలో బ్రిడ్జి వద్ద మోటార్ గ్రేడర్ వెహికిల్ ఎంపి 39 హెచ్ 2275 నెంబరు గల వాహనం ఓ ఆర్ ఆర్ వైపు వెళ్లి ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా, ఇండికేటర్ లైట్స్ వేయకుండా, ఒక్కసారిగా ఒక్కసారిగా రోడ్డుపైకి రివర్స్ చేస్తున్నాడు. ఈ క్రమంలో మోటార్ గ్రేడర్ వెహికిల్ లహరి బస్సును ఢీకొంది. దీంతో అదుపుతప్పిన లహరి బస్సు బోల్తా పడింది అందులో ప్రయాణిస్తున్న వెంకటేష్ గంపల శ్రీకాంత్, ఎండి జాకీర్ హుస్సేన్, వజ్జా కోటేశ్వర్ రావు, ఎస్కె మూజి, కళ్లెం రత్నరాజులకు గాయాలయ్యాయి. బస్సు ధ్వంసమైంది. గాయాలైన వారిని 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎం కు చికిత్స నిమిత్తం తరలించారు. సమాచారం తెలుసుకున్న కేయు పోలీసులు పుట్టావుటిన సంఘటనా స్థలం కు వచ్చారు. అప్పటికే ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. వెంటనే ట్రాఫిక్ ను క్లియర్ చేసి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హసన్పర్తి, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి దశల వారీగా లబ్ధిదారులకు చెల్లింపులు అవుతాయి కనుక నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు రికార్డులు సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఇదే గ్రామంలోని రేషన్ షాప్ ను కలెక్టర్ సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత మందికి సన్న బియ్యం పంపిణీ జరిగిందని, ఇంకా ఎంత మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉందని సదరు డీలర్ ను





కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుకు సన్న బియ్యం పంపిణీ అందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్,స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజల్లో మావోయిస్టులకు ఆదరణ కరువైంది

### కర్రెగుట్ట భద్రత పై పటిష్టమైన చర్యలు

### జిల్లా ఎస్పీ శబరిష్ వెల్లడి

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): ప్రజల్లో మావోయిస్టులకు ఆదరణ పూర్తిగా కరువైందని జిల్లా ఎస్పీ శబరిష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణలోని దాని ప్రాబల్యం పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయిందని ఎస్పీ అన్నారు. మంగళవారం ఈ మేరకు ఎస్పీ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీకి ప్రజలలో ఎటువంటి ఆదరణ లేదని, ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎవరు నమ్మడం లేదు, మావోయిస్టు పార్టీ కేవలం తన ఉనికిని చాటుకోవడానికి, ఆ పార్టీ నాయకుల స్వప్రయోజనాల కోసం ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాల్లోని సరిహద్దు కర్రేగుట్ట ఆటవి ప్రాంతంలో మావోయిస్టుల మతిభ్రమించి రక్షణ పేరుతో ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశాలలో ప్రెషర్ మైన్స్ పెట్టి వారి ప్రాణాలు బలిగొంటున్నారు. ఈ విధంగా సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వారు పెట్టిన ప్రేషర్ మైన్స్ వల్ల బలి అవుతున్న అమాయక గిరిజన, గిరిజనేతర ప్రజలపై పోలీస్ ఇన్ఫార్మర్ అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన ప్రేషర్ మైన్స్ వలన కర్రేగుట్ట పైకి పశువులను మెపటం కోసం వెళ్లిన ముకునూర్ పాలెం గ్రామానికి చెందిన మూగ, చెవిటి వ్యక్తి అయినా సోయం పెంటయ్య వేదురు బొంగుల కోసం వెళ్లిన కొంగల గ్రామానికి ఇల్లందుల ఏసు ఈ ఇద్దరు చనిపోగా, దైవ దర్శనం కోసం వెళ్లిన చొక్కాల గ్రామానికి చెందిన డర్రా సునీత, చేపల వేటకు వెళ్లిన అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్, వంట చెరుకు కోసం వెళ్లిన ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి తీవ్రగాయాలపాలైనారు. పౌర హక్కుల సంఘాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మావోయిస్టుల చర్యలను ఖండిచాలని వారిని కోరడం జరుగుతుంది. ములుగు జిల్లా, బీజాపూర్ జిల్లా




సరిహద్దులలోని వివిధ గ్రామాల గిరిజన, గిరిజనేతర ప్రజలు పూర్తిగా అటవీ ఉత్పత్తులపై, పశువుల పెంపకం పై ఆధారపడి వారి జీవనం కొనసాగిస్తూ ఉంటారు, వారు నిత్యం తిరిగే ప్రదేశాలలో మావోయిస్టులు ప్రెషర్ మైన్స్ ఆమర్చి వారి జీవించే హక్కును కాలరాస్తున్నారు. సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి ప్రెషర్ మైన్స్ ను వెంటనే వారు వాటిని తొలగించాలి, సరిహద్దు గ్రామాలలోని ప్రజలు ఎవరు భయపడకూడదు అని ప్రజల భద్రతపై ములుగు పోలీస్ పటిష్టమైన భద్రతపరమైన చర్యలు తీసుకుంటుందని, నిత్యం బాంబు నిర్వీర్యం చేసే బృందాలతో కర్రేగుట్ట పై తనిఖీలు చేస్తూ మావోయిస్టులు అమర్చినట్టువంటి ప్రేషర్ మైన్స్ ఎప్పటికప్పుడు తొలగిస్తుందని, ఎవరికైనా అనుమానాస్పదంగా ఆటవి ప్రాంతంలో మైన్స్ కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ములుగు ఎస్పీ తెలిపారు.

# కదిలిస్తే.. కన్నీళ్లే...



ధోని సాయిలు (మామిడి రైతు)

**వడగళ్ల వానతో బాధ్యిత కుటుంబాల్లో ఆవేదన**

**చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో మనోవేదనలో అన్నదాతలు**

**వరి, మిర్చి, మామిడి రైతుకు కోలుకోలేని నష్టం**

**ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు**

మొదటి పేజీ తరువాయి..

ఈదురు గాలుల వడగళ్ల వాన తీరని నష్టాన్ని, మనోవేదనను మిగిల్చింది. సోమవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కురిసిన భారీ వర్షం అన్నదాతలను కోలుకోలేని విధంగా నష్టపరిచింది. మంగళవారం ఉదయం నుండే అన్నదాతలు తమ పంట పొలాలను, మామిడి తోటలను





చూసేందుకు పరుగులు పెట్టగా అక్కడి పరిస్థితి అన్నదాతను తీవ్రంగా కృంగ తీసింది. చేతికొచ్చిన పంట నేలరాలిపోగా ధాన్యం రాలిపోవడం, మామిడి కాయలు రాలిపోవడం దృశ్యాలు చూసి అన్నదాత కంట కన్నీరు కారింది. ఎటు చూసినా ప్రకృతి సృష్టించిన బీభత్సంలో జరిగిన నష్టమే తలుచుకుంటూ అన్నదాతల కుటుంబాలు కుమిలిపోయాయి. రైతులను ఎవరిని కదిలించిన కన్నీటి కష్టాలతో తమ బాధలను ఏ కరువు పెట్టడం కనిపించింది. తమ కష్టాలు తీర్చేందుకు ఏ అధికారి వచ్చి పంట పొలాలను పరిశీలిస్తారో.. ఏ నాయకుడు వచ్చి కష్టాలు తీర్చేందుకు ఆపన్న హస్త అందిస్తారని ఎదురు చూడటం కనిపించింది. జరిగిన పంట నష్టాన్ని త్వరితగతిన అంచనావేసి ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

ఆటో తోలుకుంటూ జీవనం సాగించే తను మార్కెట్లోని మామిడి వ్యాపారుల ప్రోత్సాహంతో సుమారు 20 ఎకరాల వరకు మామిడి తోటలను కౌలుకు తీసుకున్నానని అప్పులు తెచ్చి పెద్ద మొత్తంలో కౌలుకు కట్టి పంట చేతికి వచ్చే సమయానికి ఈదురుగాళ్ల వల్ల జరిగిన నష్టం తమని తమ కుటుంబాన్ని రోడ్డుపాలు చేసిందని ములుగు జిల్లా గోవిందరావుపేట గ్రామానికి చెందిన ధోని సాయిలు అనే మామిడి రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి దుర్భర పరిస్థితులు ఎప్పుడు తలెత్తలేదని గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు 60 శాతం మామిడికాయలు రాలిపోగా సోమవారం నాటి ఈదురు గాళ్లకు మామిడి తోటలు పూర్తిగా నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని వేడుకున్నారు

**బండి సురేష్ (వరి రైతు)**



చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నష్టం జరిగిందని, వరి ధాన్యం రాలిపోయి రైతులకు కన్నీళ్లు మిగిలాయని ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అధికారులు తక్షణమే నష్ట జరిగిన పంట పొలాల జాబితా తయారు చేయాలని వేడుకున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ వారోత్సవాలు



కాటారం, ఏప్రిల్ 08, మేజర్ సూర్య న్యూస్ : అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగారం సెక్టార్ కింద అల్లిపూర్ అంగన్వాడి కేంద్రంలో ముసుకుల శ్రీలత రెడ్డి, కాటారం, ప్రతాపగిరి, గారేపల్లి, నస్తరుపల్లి, మేడిపల్లి, బయ్యారం, గుమ్మల్లపల్లి, చిదేనేపెల్లి, బస్వాపూర్, పోతుల వాయి, సుందరాజిపేట్ అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. చిన్న పిల్లలకు సమీకృత ఆహారం తీసుకోవడం వల్ల మెదడు ఇతర అవయవాలు సకాలంలో అభివృద్ధి చెందుతాయని అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## కోటగుళ్లలో నిర్మించిన మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించాలి



**బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్**

గణపురం,రూరల్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని కోటగుళ్లలో టూరిజం ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించాలని బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. మంగళవా రం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభమైందని పనులు పూర్తయి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ప్రారంభించడం లేదన్నారు దీంతో కోట గుళ్లకు వచ్చే పర్యాటకులు ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , టూరిజం శాఖ వారు స్పందించి వెంటనే మరుగుదొడ్లను ప్రారంభించి వాడుకలోకి తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్ బీజేవైఎం నాయకులు కర్క అన్వేష్ చరణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయానికి మైక్ సెట్ బహూకరణ



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్08,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయానికి బీజేపీ మండల కార్యదర్శి శివునిపల్లి తాజా మాజీ సర్పంచ్ బూర్లవిష్ణు మూర్తి కుటుంబ సభ్యులు మైక్ సెట్ బహూకరణ చేయడం జరిగింది .మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బూర్ల విష్ణుమూర్తి మాట్లాడుతూ తనకు తోచిన విధంగా ఆలయానికి మైక్ సెట్ అందించడం జరిగిందమన్నారు. అదే విధంగా నూతన విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంజనేయ స్వామికి సేవ చేసుకోవడంలో తనకు ఎంతో తృప్తిగా ఉందన్నారు. అదేవిధంగాతోట సురేందర్ కొబ్బరి కాయ కొట్టు బేసిన్ అందజశారు. ఆంజనేయస్వామి ఆలయానికి సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక శరత్ కుమార్, కేశోజు భీష్మ చారి, కేశోజు ఉపేందర్,తోట ఉపేందర్,తోట సోమయ్య,తోట బుజ్జమ్మ,తోట రమేష్,తోట సురేందర్, తోట రమ, గాండ్ల బుచ్చమ్మ, తోట మహేందర్, బూర్ల నర్సింహులు, బూర్లకొమురయ్య, బూర్ల సత్తెమ్మ, బూర్ల ధార్మిక, బూర్ల అధ్విక్, బూర్ల ఉమేష్ చంద్ర, బూర్ల మహేష్ చంద్ర పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి**

**ఈ నెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ**

**ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ, రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




జనగామ, అర్బన్, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈ నెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో ఇప్పటివరకు స్వీకరించిన ఆన్లైన్ దరఖాస్తుల విషయాలపై ఆరా తీశారు. జిల్లాలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద వచ్చిన దరఖాస్తుదారుల భూముల పరిశీలనను వేగంగా చేపట్టాలని, అభ్యంతరాలు లేని వాటికి త్వరితగతిన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకునేలా దరఖాస్తుదారులకు చరవాణి ద్వారా మరోసారి అవగాహన కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువును పెంచినందున దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కింద పూర్తిస్థాయి రుసుములు చెల్లించి, భూముల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. ఈ మేరకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని, యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను మునిసిపల్, ఎంపిడిఓ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలోనూ అందజేయాలని ఈకలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎస్సీడీఓ విక్రమ్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, టీపీఎస్ ప్రశాంతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# ఈ నెల 11న జరిగే జాబ్ మేళాకు పక్కడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 11వ తేదీన వరంగల్ నగరంలోని సికే నాయుడు కన్వెన్షన్ హాల్ లో జరిగే జాబ్ మేళా కు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 9:30 గంటల నుండి జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పై నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని వరంగల్ జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించాలనే ముఖ్య ఉద్యేశ్యంతో టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు అంకితభావంతో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రణాళిక బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు.60కు పైగా వర్చుసా, జంపాక్, ఫ్యాక్ కోన్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొని వేలాది మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్న నేపథ్యంలో మెప్మా, డిఆర్డీఓ, జిల్లా సంక్షేమ, యువజన శాఖలు, ఉపాధి కల్పన తదితర సంబంధిత శాఖల ద్వారా నిరుద్యోగ యువత పెద్దఎత్తున నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనితోపాటు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి వేసవి దృష్ట్యా వారికి ఇబ్బందులు కలుగకుండా భోజనం, మంచి నీటి సౌకర్యం, అంబులెన్స్, ఆరోగ్య శిబిరం, నిరంతారాయ విద్యుత్తు, అగ్నిమాపక యంత్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇటీవల మంత్రి కొండా సురేఖ క్యూఆర్ కోడ్ తో గల పోస్టర్ విడుదల చేశారని, వరంగల్ జిల్లా నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకొవాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఏసీపీ. నందిరామ్ నాయక్, జిల్లా అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.







# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

### విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత

గణపురం రూరల్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. 2024 –2025 విద్యాసంవత్సరానికి గాను ప్రీ ప్రైమరీ యూకేజీ క్లాస్ విద్యార్థులు ,ప్రైమరీ ఫస్ట్ క్లాస్ లో అదేవిధంగా ప్రైమరీ 5వతరగతి విద్యార్థులు హైస్కూల్ 6వ తరగతి లోకి ప్రవేశిస్తున్న తరుణంలోవిద్యార్థులకు క్యుమిలేటివ్ రికార్డ్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి, ప్రీ ప్రైమరీ కి నూతన పాఠశాల గదులను ఏర్పాటు చేసి అత్యాధునిక మౌళిక సదుపాయాలతో ''గో బ్యాక్ టు నేచర్'' అనే నినాదంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలనే సదుద్దేశంతో నూతన గదుల ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదల,వినయం, విధేయతతో చదువునభ్యసించాలని ఎంజీఎం పాఠశాల చెల్పూర్ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రదాయనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తుందని ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న




ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా అన్ని తరగతుల విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ, విశ్వం ఎడ్యూటెక్ అబాకస్ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, జిజు భాయ్ ట్రైనర్ రమ్యకృష్ణ తో పాటు మిగతాఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పైడాకుల అశోక్

మంగపేట, ఏప్రిల్ 8, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుపల్లి మాజీ సర్పంచ్ జనగాం రామచంద్ర బాబు మాతృమూర్తి సరోజన ఆదివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సోమవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారం తో లేచిపోయిన కోళ్ల రేకుల షెడ్డు



తాడ్వాయి ఏప్రిల్ 08మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఎల్లబోయిన హసీనా కోళ్ల ఫామ్ రేఖ షెడ్డు సోమవారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో పూర్తిగా రేకుల షెడ్డు కొట్టుకపోయిందని భారీ మొత్తంలో ఆర్థిక నష్టం జరిగిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తెలిపారు.

### పి.ఎ.సి.యస్ వెంకటాపురం (సొసైటీ) వారి ఆధ్వర్యంలో

# రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వెంకటాపురం నూగూరు నా చేనిమిది సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని 1. వెంకటాపురం 2. ఉప్పేడు వీరాపురం, 3. బర్లగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పి.ఏ.సి.యస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, ప్రారంభించడం జరిగినది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు అ గ్రేడ్ రూ. 2320/– లు, మరియు కామన్ రకానికి రూ. 2300/– లు కల్పించడం జరుగుతుంది. సొసైటీ ఆద్వర్యంలో 3 కొనుగోలు కేంద్రాలు మంజూరి అయినాయని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది దళారులకు తక్కువ ధరలకు అమ్ముకుని నష్టపోవద్దని ఇందు మూలంగా సూచనలు ఇవ్వడం జరిగింది జరిగింది . రైతులు పండించిన పంటను తేమశాతం 17 వచ్చేవరకు ఆరబోసుకోని, చెత్త చెదారం లేకుండా తూర్పార పట్టుకుని శుభ్రం చేసుకున్నాక కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. తేమ 17 శాతం



వచ్చి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న ధాన్యానికి ఏ ఈ ఓ లు ఇచ్చిన టోకెన్ నెంబర్ల ప్రకారం వరుస క్రమంలో కొనుగోలు జరపడం జరుగుతుందని తెలిపారు. కావునా రైతులందరు సహకరించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఏవో నవీన్, సొసైటి డైరెక్టర్ లు చిట్టెం ఆదినారాయణ, కోరం జానకిరావు, డీసీసీ బి మేనేజర్ కె నర్సింహారావు, సంఘ సెక్రటరీ ఆర్ వి వి సత్యనారాయణ, ఏ ఈ ఓ శ్యామ్, సంఘ సిబ్బంది, సెంటర్ ఇంచార్జ్ లు మరియు రైతులు బద్ది పుష్పక్ , మట్టి చందర్ రావు, కొండగోర్ల విజయ్ తదితరులు రైతులు పాల్గొన్నారు.





# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం







### -రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

మంగపేట, ఏప్రిల్ 8, సూర్య (మేజర్ న్యూస్):అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహ సాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.

అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కలెక్టర్ రాహుల్ శర్మ

### కారల్ మారక్స్ కాలనీలో జిల్లా కలెక్టర్‌తో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 08 మేజర్ న్యూస్: పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కారల్ మారక్స్ కాలనీకి చెందిన బానోత్ రాజేందర్ - మౌనిక నాయక్ దంపతుల ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన





భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేలపై కూర్చుని భోజనం చేశారు. అంతకుముందు రాజేందర్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పంపిణీ తో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాజేందర్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా, మండల అధికారులు, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు ఉన్నారు.

## పరిశ్రమల స్థాపనతోనే ఆర్థిక ప్రగతి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, ఏప్రిల్ 0 8, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో పరిశ్రమల స్థాపనతోనే ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. కలెక్టరేట్లోని మంగళవారం జిల్లా పరిశ్రమలు ప్రోత్సాహక కమిటీ (డీఐపీసీ) సమావేశం నిర్వహించారు.జిల్లాలో టీజీ ఐపాస్ క్రింద ద్వారా వివిధ శాఖలకు సంబంధించి పరిశ్రమలు నెలకొల్పుటకు ఇప్పటివరకు 1365 యూనిట్ల మంజూరుకు ప్రతిపాదనలు చేరుకోగా , 1076 దరకాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 180 ప్రతిపాదనలు అసంపూర్తిగా ఉన్నందున వివిధ కారణాల వల్ల తిరస్కరిస్తూ నిబంధనల ప్రకారం పూర్తి సమాచారంతో తిరిగి సమర్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా వివిధ శాఖల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి మంజూరుకు అనుమతులు ఇచ్చే విధంగా వివిధ శాఖలతో సమన్వయం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలన్నారు. పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశం లో జిఎం ఇండస్ట్రీస్ రమేష్, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి : కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 08 మేజర్ న్యూస్: యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, కార్మిక శాఖల అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని సూచించారు.ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలుమహిళా సమాఖ్యలకుకేటాయించాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన నియమ, నిబంధనలు బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు నగదు చెల్లింపు కొరకు కొనుగోలు వివరాలు ఎప్పటి కపుడు ట్యాబ్లలో నమోదులు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ ఎడి కనక శేఖర్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, సహాయ కార్మిక శాఖ అధికారి వినోద తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి యువశక్తి యూత్ ఆర్థిక సహాయం



రాయపర్తి,ఏప్రిల్ 8(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోనీ కొత్త రాయపర్తి కాలానికి చెందిన గారే యమునా ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం మృతురాలి కుటుంబాన్ని యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు గారే వెంకటస్వామి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు పరామర్శించి 24 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.అనంతరం కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారే కృష్ణమూర్తి మృతురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,యూత్ గౌరవ అధ్యక్షులు గారే వెంకన్న, గారే శ్రీను, గారే సందీప్,మాచర్ల పరమేష్, గారే కుమార్,యూత్ ప్రధానకార్యదర్శి గారే మదు,ఉపాధ్యక్షుడు గారే నరేష్,కోశాదికారి గారే విష్ణు, గారే బాబు, గారే మహేందర్, గారే రమేష్, గారే రాజు, గారే శ్యామ్, గారే మహేందర్, గారే కిరణ్, గారే సంపత్,గారే వినయ్,గారే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## చిల్పూర్ గుట్టను సర్వే చేసిన ఏడి మన్నెంకొండ



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),ఏప్రిల్ 08,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రం లోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి గుట్ట చుట్టూరా గల సర్వేనెంబర్ 229/1లో విస్తీర్ణం గల భూమిని ఏడి మన్నెంకొండ మంగళవారం రెండో సారి పునర్ సర్వేచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారిని బి.లక్ష్మి ప్రసన్న, చైర్మెన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు , ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేశ్, కొలిపాక రాజు ,తహసిల్దార్ సరస్వతీ ,అర్చకులు బి.రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీ రంగాచార్యులు ,కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఉపఎన్నికల భయం పట్టుకుంది

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్08,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఉప ఎన్నికల భయం పట్టుకుందని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని శ్రీరస్తూ ఫంక్షన్ హాలులో బీజేపీ మండలా. ధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రియాశీల సభ్యుల సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌడ రమేష్ హాజరైమా ట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి, కుటుంబ అభివృద్ధిని చక్కబెడుతున్నాడని విమర్శించారు. ఏళ్ళు గడుస్తుంటే శిలాపలకాలు శిథిలమైపోతున్నాయి కానీ లెదర్ పార్క్ ఊసులేదని, డివిజన్ గా మారినా డిగ్రీకాలేజ్ దిక్కులేదని పేర్కొన్నారు. ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారి ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అవకాశవాదిగా మారాడని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని పేద ప్రజల కోసం కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తూ పేదవాడి పైన రూపాయి భారం లేకుండాగరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కిలో మాత్రమే ఇస్తుందని వారిచ్చే ఒక్క కిలో బియ్యానికే ప్రచార ఆర్భాటాలతో హోరెత్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఐతే ఒకరికి ఐదు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరూ తన కుటుంబంగా భావించుకున్నారని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేకించిన నాయకులందరూ వారి ఆస్తులను వక్ఫ్ బోర్డుకు రాసిచ్చి ఆ తర్వాతే ప్రజల్లోకి తిరగాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి రోడ్ విశ్వనాథపూర్ నుంచి హిమ్మత్ నగర్ మీదుగా జఫర్ గడ్ వరకు డబుల్ లైన్ రోడ్ వేసి రవాణా సౌకర్యం మెరుగు పరచాలని డిమాండ్ చేసారు. ప్రపంచంలోనె అత్యంత అధిక సభ్యత్వం కల్గినటువంటి ప్రజాస్వామ్య బద్ధమైనపార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పుకోడానికి గర్విస్తున్నమన్నారు.సామాజిక రుగ్మతులను రూపుమాపా



డం కోసం భారతీయ జనతా పార్టీ అమోఘమైన శక్తిని కలిగివుందనిఅందుకు నేడు కేంద్రప్రభుత్వ పనితీరే మచ్చుతునకన్నారు.దేశపురోగతిలో భాగంగా మన ఇంటినుండే స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పలుకుతూ బీజేపీ కార్యకర్తగా దేశసేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు బిజెపి కార్యకర్తల్లో నూతనోత్తేజం కలిగించిందని ఇదే ఉత్సాహంతో రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజేపీబలం చాటే విధంగా గ్రామాల్లో , బూత్ లలో భారతీయ జనతా పార్టీని మరింత పటిష్టంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరిని బీజేపీ పార్టీ సభ్యత్వం ఇవ్వాలని తెలిపారు.భావి తరాలకు ధర్మబద్ధమైనటువంటఅవినీతి రహిత పాలన అందించడానికీ తెలంగాణ రాష్ట్రంలో కాషాయజెండా ఎగరేసే దిశాగా ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ ఇనగాల యుగేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రడపాక ప్రదీప్, జిల్లా అధికార ప్రతినిధి బాస్కుల ఆరోగ్యం, మండల ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణుమూర్తి, మండల ఉపాధ్యక్షుడు బూర్లఅనిల్, బీజేవైఎం అధ్యక్షుడు మంద రాజేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కందిమల్ల కృష్ణమూర్తి, నవీన్ రెడ్డి, బీజేవైఎం నాయకుడు కొలనుపాక శరత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుండ్రు నవీన్ రెడ్డి, కత్తుల రాజు, కుమ్మం సతీష్, వైట్ల రమేష్, దిగోజు వెంకటయ్య, రావుల రమేష్, కత్తి సందీప్, నారాబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వడగండ్ల వర్షం బాధిత రైతులను ఆదుకుంటాం

**ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి సీతక్క**

**వడగళ్ల వాన వల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**

**170 ఎకరాల మామిడి తోట, 6000 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని అంచనా**

**నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందిస్తాం**

**తడిసిన ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**

గోవిందరావుపేట, ఏప్రిల్ 8 (మేజర్ సూర్య): వడగల వాన బీభత్సంతో నష్టపోయిన ప్రతి ఒక్కరు బాధితులని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. గోవిందరావుపేట మండల రంగాపూర్, గోవిందరావుపేట, రాఘవపట్నం, కోటగడ్డ, పసర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకస్మాత్తుగా వచ్చిన సుడిగాలుల బీభత్సానికి, అకాలంగ కురిసిన వడగండ్ల వర్షం వలన నష్టపోయిన వరి, మామిడి పంటలను, గాలి బీభత్సానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పుల పరిశీలన కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పరిశీలించి బాధితులను ఓదార్చారు. అకస్మాత్తుగా వచ్చిన సుడిగాలి వలన ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా అయిందని, అలాగే మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపోయి రైతులు చాలా నష్టపోయారని, అకాల వడగండ్ల వర్షం వలన కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయిందని, నష్టపోయిన ప్రతి రైతుకు, అలాగే ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తాం అని, ఇప్పటికే అధికారులకు మంత్రి సీతక్క జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ అకస్మాత్తుగా పెద్ద ఎత్తున వచ్చిన సుడిగాలి వలన, అకాల వడగండ్ల వర్షం వలన మామిడి, వరి పంటల నష్టం వాటిల్లిందని, నష్టం జరిగిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా



ఉంటుందని, అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్ తో పాటు, స్థానిక అధికారులతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి, కూలిపోయిన ఇండ్ల కుటుంబాలను కలిసి అందరికీ అండగా నిలబడ్డారు. కురిసిన వర్షం వలన



సుడిగాలి భీభత్సం వలన జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి త్వరగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే నిన్న ఉవ్వెత్తున వీచిన గాలుల వలన ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా పోయిన వారికి ఇండ్లు ఇప్పిస్తాం అని, ఇండ్ల మరమ్మత్తుల కొరకు నష్టపరిహారం అందిస్తాం అని అన్నారు. స్థానిక అధికారులు మండలంలోని ప్రతి గ్రామంలో సర్వే చేసి ఇల్లు కూలిపోయిన వారందరి జాబితా సిద్ధం చేసి వెంటనే వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అలాగే ఇప్పటికే 170 ఎకరాల మామిడి తోట, 6000 ఎకరాల వరి పంట నష్టం వాటిల్లిందని అంచనా అని, వెంటనే వ్యవసాయ అధికారులు ఎంత మేరకు పంట నష్టం వచ్చిందో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. అలాగే వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇండ్లు కూలిపోయిన వారికి కూడా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, బ్యాంకు బుక్ జిరాక్స్ కాపీలు వ్యవసాయ అధికారులకు ఇస్తే మీకు తక్షణ పంట సహాయం అందిస్తామని అన్నారు. అలాగే ఇండ్లు కూలిపోయిన వారు కూడా కూలిపోయిన ఇండ్ల ఫోటో, ఆధార్ కార్డు, ఫోటోలు స్థానిక అధికారులకు అందజేయాలని, ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందిస్తాం అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అలాగే తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, రైతులు అందరూ పాల్గొన్నారు.





# ఉపాధ్యాయ చేతుల్లోనే దేశ భవిష్యత్తు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

కాటారం, ఏప్రిల్ 08, మేజర్ సూర్య న్యూస్: దేశ భవిష్యత్తు, సమాజ శ్రేయస్సు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా సేవలందిస్తూ, 26 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసుకున్న పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు జన్నపురెడ్డి ఉమారాణి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం స్థానిక కాటారం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు హాట్కర్ సమ్మయ్య , సభ సమన్వయకర్తగా సతీష్, రాజు నాయక్ లు కార్యక్రమాన్ని వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని పవిత్రమైన బాధ్యత అని అన్నారు. వేలాదిమందిని ప్రభావితం చేయగల శక్తి కేవలం ఒక ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందన్నారు.అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని, ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే ఇతర వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘకాలం 26 ఏళ్ల పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసే ఎందరో పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత ఉమారాణికి దక్కుతుందని అన్నారు. ఎన్నో పదవులు స్వీకరించి రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలుగా పనిచేస్తూ సంఘ అభ్యున్నతికి ఇతోదికంగా కృషి చేశారని ఉమారాణి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులందరికీ నగదు రహిత హెల్త్ కార్డులను ఇప్పిస్తానని అన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో రూపొందించిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ సిపిఎస్ ను రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని వర్తించేలా ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. అతి త్వరలోనే మిగిలిపోయిన స్పౌజ్ బదిలీల ఆర్డర్లను ఇప్పించడంతోపాటు, ఆగిపోయిన మ్యూచువల్ ఆర్డర్లను కూడా త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి ఉత్తర్వులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్, కాటారం మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్, తిరుపతి, వరంగల్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఉమా మహేశ్వర్ , జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం జిల్లా



ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బాబు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, అఫ్రోజు జిల్లాలోని వివిధ మండలాల పిఆర్టియు శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఊకల్ నాగేంద్రుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బస్వరాజు లక్ష్మీ దంపతులు

గీసుగొండ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లాలోని ప్రసిద్ధమైన ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఎంఎల్ సి బస్వరాజ్ సారయ్య లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఏకాదశి ఆశ్లేష నక్షత్రం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు తెలిపారు.

## కొమ్మాల జాతర హుండీ ఆదాయం రూ.15.69 లక్షలు

### హుండీలో 4కిలోల మిశ్రమ వెండి,12 గ్రాముల మిశ్రమ బంగారం



గీసుగొండ 08 మేజర్ న్యూస్ (సూర్య): కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర లో భాగంగా రెండవ దఫా హుండీ లెక్కింపు కళ్యాణ మండపంలో జరిగింది.హుండీ ఆదాయం 9లక్షల 16వేల 892 వచ్చిందని,వివిధ రకాల అర్జిత సేవా టిక్కెట్ల ద్వారా రూ.6లక్షల 52 వేల266 ఆదాయం వచ్చిందని,మార్చి 25వ తేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు (13 రోజులు) హుండీ లెక్కింపు ద్వారా మొత్తము రూ.15లక్షల 69వేల158 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డి.అనిల్ కుమార్,వరంగల్ డివిజన్ పరిశీలకులు, వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు,ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ కడారి రాజు,రవీందర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది,అర్చకులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన పుల్ల కుమారస్వామి



కమలాపూర్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మం డల కేంద్రానికి చెందిన పుల్ల కుమారస్వామి కాకతీయ యూనివ ర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా సాధించారు. కాకతీయ యూనివ ర్సిటీ తెలుగు శాఖ ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 2016 లోనే ఎం.ఫిల్ పూర్తి చేసిన కుమారస్వామి నాలుగు జాతీయ సెమినార్లలో పాల్గొనటం తో పాటుగా 10 ఆర్టికల్స్ రాశాడు. తెలంగాణ దళిత నవల లు అధ్యయనం 2006 సంవత్సరం నుండి 2016 సంవత్సరం వరకు మధ్యకాలంలోని నవలలను గురించి పరిశోధించి, అధ్యయనం చేసిన గ్రంధాన్ని 2025 సంవత్సరంలో సమర్పించారు. అందుకుగాను కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ పుల్ల కుమారస్వామికి డాక్టరేట్ పట్టాను అంద జేశారు. విద్యాభ్యాసం మొదలు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసించిన పుల్ల కుమారస్వామి చదువుపై ఆసక్తితోనే, ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో పట్టుదలతో కష్టపడి చదివి కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కుమారస్వామి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల ఆయన స్నేహి తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం




స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్08,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి మాట్లాడుతూ భిన్న సంస్క ృతులు,భిన్న సాంప్రదాయాలు కలిగిన భారత దేశంలో బిన్నత్వంలో ఏకత్వం సాధించుటకు అలాగే విద్యార్థులలో దేశభక్తి ,జాతీయ సమైక్యత పెంపొందించుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు దేశ సంస్క ృతి పట్ల అవగాహన కలుగుతుందని వారి క్రమ శిక్షణకు దోహదపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తెలం గాణ, హర్యానా రాష్ట్రాలకు చెందిన సంస్కృతులకు సంబంధించిన వివిధ నృత్యాలు,నాటికలు,భాషాపదాలు,వంటకాలు మొదలైనవి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఏపీపీసీ ఛైర్మెన్ భేతి మంజుల ఫిజికల్ డైరెక్టర్ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యాయులు సలావుద్దీన్,రంజిత్ కుమార్,రుద్ర,రవీందర్, రుద్రమదేవి, వీరబ్రహ్మం, ఎం.శ్రీనివాస్, వి.మురళి,అనసూయ, కృపమ్మ, జగదీష్, రవి ,సువర్ణ ,సీఆర్పీ శ్రీలత,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 8(మేజర్ న్యూస్ సూర్య):ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవ్వాలనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని బురహాన్ పల్లి గ్రామా నుండి కొండూర్ మీదగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అప్సర్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అన్ని దేశాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కందికట్ల రాజయ్య,బురహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు గిర గాని రాజు,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,గుగులోత్ శ్రీనివాస్ నాయక్, ఎనగందుల మురళి,ఉల్లెంగుల నర్సయ్య, చెవ్వ కాశీనాథం, ఐరెడ్డి ఎల్లారెడ్డి,గుగులోత్ యాకుబ్ నాయక్, కాజా మియా, సూదుల నిఖిల్,రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోడేపాక జెడ్పీహెచ్ఎస్ లో ట్వీన్నింగ్ స్కూల్ కార్యక్రమం




కొత్తపల్లిగోరి(రేగొండ),ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని చిన్నకోడెపాక జడ్.పి.ౕ వాచ్.ఎస్ పాఠశాలలో మంగళవారం ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమం నిర్వహించినట్లు ఒక ప్రకట నలో తెలిపారు. ప్రకటనలోని వివరాల ప్రకారం.. కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడపాక జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలను ట్విన్నింగ్ స్కూల్ కార్యక్ర మంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ దామరంచపల్లి, జడ్పీహెచ్ఎస్ చెన్నాపూర్ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎస్.రాజు హాజరయ్యారు. ఈ సందర్శనలో విద్యార్థులు చిన్నకోడపాక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వాతావరణాన్ని, భోధనా వనరులను, ఉత్తమ అభ్యాసాలను తెలుసుకున్నారు. పాఠశాలలోని ల్యాబ్ ను చూసి విద్యార్థులు ఉత్తేజితులయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా వచ్చిన విద్యార్థులకు ల్యాబ్ లో ఉన్న ప్రతి పరికరాన్ని వివరించారు. అలాగే ప్యానెల్ బోర్డు ద్వారా జరిగే లైబ్రరీ నిర్వహణను, గణిత ల్యాబ్ ను, పాఠశాల ఆవరణం వంటి తదితర అంశాలపై వివరించారు. అనంతరం చిన్నకోడపాక జడ్పీహెచ్ఎస్ లో బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎస్.రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఇఓ రాజు, జడ్.పి.హెచ్.ఎస్ చిన్నకోడపాక ప్రధాన ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు రాములు, ఎంపీయూ పీఎస్ దామరంచపల్లి ప్రధానోపాధ్యాయులు సునీల్, ఎంపీయుపిఎస్ చెన్నాపూర్ ప్రధాన ఉపాధ్యాయురాలు లలిత, స్కూల్ కాంప్లెక్స్ సిఆర్పి ఆర్.సహదేవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: మే మాసంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 1 నుండి 31వ తేదీ వరకు పలు క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుండి 25 వరకు నగరంలోని ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుందని, అందుకు తగిన విధంగా అన్ని విభాగాలకు చెందిన జిల్లా అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి విద్యాశాఖ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా క్రీడా శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో పాలు, గుడ్లు, అల్పాహారం అందించాలని సూచించారు. క్రీడాకారుల స్పందనకు అనుగుణంగా నగరంలోనే వివిధ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ప్రతిభకు మెరుగులు దిద్దుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 22 క్రీడాంశాలలో






శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థులు, యువత పాల్గొనేలా కృషి చేయాలని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు క్రీడా సంఘాల బాధ్యులను కోరారు. హనుమకొండ జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ కోరారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో క్రీడాకారులను పాల్గొనేలా చేయడంలో వ్యాయామ శిక్షకుల పాత్ర కీలకమన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర , జాతీయస్థాయి పోటీలలో బంగారు తదితర పతకాలను సాధించారని పేర్కొన్నారు. జెఎన్ఎస్ అభివృద్ధికి కలెక్టర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహిస్తుందని, స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు దోహదపడతాయని అన్నారు. జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించేలా ప్రణాళిక చేసినందుకు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ30 రోజులపాటు నిర్వహించే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, రెజ్లింగ్, కబడ్డీ, క్రికెట్, లాన్ టెన్నిస్, సాఫ్ట్ బాల్, హాకీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, తదితర క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలోని కార్యాలయంలో క్రీడాంశాలలో పాల్గొనదలచిన క్రీడాకారులు, విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డీఈఓ వాసంతి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం , వివిధ క్రీడా సంఘాల బాధ్యులు పింగిలి రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ క్రీడా సంఘాల బాధ్యులు , ఎస్జీఎఫ్ సెక్రటరీ దస్రు నాయక్ , పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

కాటారం, ఏప్రిల్ 08, మేజర్ సూర్య న్యూస్; ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం జయశంకర్ భూపాలపల్లి విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ కాటారం మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు అమ్మ ఆదర్శ పాఠశాలలనే పథకం ప్రవేశపెట్టి పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాలను కల్పనకు కోట్ల రూపాయలను వెచ్చించి ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ముందుకు రావాలని ఉపాధ్యాయులంతా కలిసి ఉద్యమంలా ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కల్పించేందుకు కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో వినూత్నంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ చేపట్టిన ఈ బడిబాట కార్యక్రమం






చాలా అభినందనీయమని జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు ఈ బడిబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుకునే బాధ్యత తీసుకోవాలని కోరారు.. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించడం కొరకు ముందస్తుగా ఈ బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,అన్ని పాఠశాల హెడ్మాస్టర్ లతో నిన్ననే సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిందిగా సమాచారాన్ని అందించి, ప్రతిష్టాత్మకంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో అన్ని పాఠశాలల్లో ఈ బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించామని, ఈరోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మన జిల్లాకు రావడం, బడిబాట కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా శుభ సూచకమని తెలిపారు.. జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు, హెడ్మాస్టర్లు,విద్యార్థిని తల్లిదండ్రులు యువకులు, శ్రేయోభిలాషులు అందరూ ఒక ఉద్యమంలా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ కార్యాలయ అధికారులు అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ ,సెక్టోరియల్ అధికారులు దుప్పటి రాజగోపాల్ , సి ఎం ఓ సామల రమేష్, జిసిడిఓ శైలజ, డీసీఇబీ అసిస్టెంట్ సెక్రటరీ కిషన్ రెడ్డి లతో పాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఉమారాణి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...




# అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు వైద్య పరీక్షలు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్08,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా కమిషనరేట్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రం 2 లో శిశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇందులో బాగంగా పిల్లల మానసిక ఎదుగుదల, వారి దృష్టి లోపాలను గుర్తించుటకు ఆర్ బి ఎస్ కే ఘనపూర్ టీం ఏ బృందంచే 121 మంది పిల్లలకు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ ఆకస్మిక తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ, డాక్టర్ అజయ్ కుమార్ ,ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీనాథ్ ,ఫార్మసిస్ట్ అఫ్రీన్,ఏఎన్ఎం మౌనిక, అంగన్వాడి టీచర్ రాణి, అంగన్వాడి ఆయా పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వరి పంట కోసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించండి

### మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామి నాయక్,



పెద్దవంగర, ఏప్రిల్ 8, (సూర్య న్యూస్)వరి పంట కోసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం క్లస్టర్ ఉప్పరగూడెం గ్రామంలో పర్యటిస్తూ రైతులకు పత్తి విత్తన సాగులో ముందస్తు సాగు ప్రణాళికలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. బిటి 3 పత్తి విత్తనాలను సాగు చేయకూడదని, దాని యొక్క దుష్ప్రభావాలను క్షుణ్ణంగా రైతులకు వివరించారు. రైతులు ఏ విత్తనాలనైనా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, అదే విధంగా బిల్లు రిసిప్ట్ తప్పనిసరిగా తీసుకోవాలని, దళారులు మరియు మధ్యవర్తుల ద్వారా మోసపోవద్దని రైతులకు తెలియజేశారు. రైతులు వరి పంట కోసే దశలో తగు జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎం.విశ్వశాంతి, జి.రాజు, ఎస్.యశస్విని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశా కార్యకర్త మృతి



భీమదేవరపల్లి, ఏప్రిల్ 08(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పి హెచ్ సి పరిధిలోని కొత్తకొండ సబ్ సెంటర్ చంటయ్యపల్లి ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న లింగాల స్వరూప (42) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. స్వరూప గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించి మృతి చెందింది. ఆమె మృతికి ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మృతదేహాన్ని సందర్శించిన డా. ప్రదీప్ రెడ్డి నివాళులర్పించారు. ఆశ వర్కర్ గా పని చేస్తూ గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందించిన స్వరూప మరణించడం దురదృష్టకరమన్నారు. స్వరూప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆశా కార్యకర్తల యూనియన్ డిమాండ్ చేశారు.

# అక్రమమన్న బుక్కులు సక్రమం ఎలా అయ్యాయి

### ఇంచార్జ్ ఈవో సమాధానం చెప్పాలి...

పాలకుర్తి ఏప్రిల్ 08మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం వలిమిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి రోజున జరిగిన కళ్యాణ మహోత్సవానికి కొంతమంది వ్యక్తులు కళ్యాణం టికెట్ల బుక్కులు ముద్రించి డబ్బులు వసూలు చేశారని, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని...ఆ బుక్ లకు మాకు ఎలాంటి సంబంధం లేదని... విచారణ అధికారి సమక్షంలో విలేకరులకు చెప్పిన దేవస్థానం ఇంచార్జ్ ఈఓ మోహన్ బాబు రాములోరి కళ్యాణానికి అదే బుక్ లోని రసీదుల జంటలను అనుమతించారని,అక్రమమని చెప్పిన బుక్కులు సక్రమం ఎలా అయ్యాయని వల్మిడి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కత్తి సైదులు, వల్మిడి దేవస్థానం మాజీ చైర్మన్ చెరుకు రాములు ప్రశ్నించారు. ఈవో పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదుకు అతి గతి లేదని, గ్రామ ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారని అన్నారు. నకిలీవిగా వారు చెప్పిన రసీదులను కళ్యాణానికి అనుమతించడంతోనే ఈవో ప్రమేయం కూడా ఉందని మేము భావిస్తున్నట్లు చెప్పారు. ఈవో మాటలు నమ్మశక్యంగా లేవని... దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వల్మిడి దేవస్థానం కు వేలకోట్ల రూపాయలతో వెంచించి పురాతనమైన ఆలయాన్ని సుందరవణంగా మరియు మరో భద్రాద్రిగా తీర్చిదిద్చిన గొప్ప నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని వారన్నారు. అలాంటి నాయకునికి ఆహ్వానం



పంపకపోవడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వెన్నమనేని మురళీధర్ రావు, వీరమల్ల రాజు, వల్మిడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నీరటి సోమయ్య, మంచుప్పుల మాజీ గ్రామ ఉపసర్పంచ్ బొలగాల శ్రీనివాస్, వల్మిడి గ్రామ పార్టీ అధ్యక్షుడు పంగ సైదులు, గునిగంటి వాసు రావు,మారపల్లి అంజయ్య, చెరుకు నరేందర్, పర్వత వెంకటయ్య, వీరమల్ల రాజు, దూపతి వెంకటయ్య, తండా శ్రీనివాస్, కేసారపు శ్రీనివాస్ రెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 22నుంచి తానంచర్ల గంగాభవాని జాతర

### - మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

### - ఆలయ ధర్మకర్త రామసహాయం సత్యనారాయణ రెడ్డి

మరిపెడ,ఏప్రిల్ 08,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 20,21,22 తేదీలలో (ఆది,సోమ,మంగళ వారాలు)తానంచెర్ల గంగాభవాని జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం పొందాలని ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు రామసహాయం సత్యనారాయణరెడ్డి,తేరా ప్రభాకర్ రెడ్డి,ఆలయ పూజారి యసారపు లింగయ్య తెలిపారు.మంగళవారం మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలయ స్థలదాతలైన స్వర్గీయ రామసహాయం రంగారెడ్డి ఆలయాన్ని ఏంతో అభివృద్ధి చేశారని,వారి కుటుంబ సభ్యులుగా దానిని కొనసాగిస్తూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.అందరి సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తామని ఎప్పటిలాగానే రాజకీయ ఫ్లెక్స్ లు,ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేదమన్నారు.సంబంధిత అధికారుల సహాయ సాకారాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో గ్రామపెద్దలు రామసహాయం ఆనందరెడ్డి,అజిత్



రెడ్డి, వాసంశెట్టి రమేష్,పాశం నరేష్ రెడ్డి,దిగజార్ల ముకేశ్, వొడపల్లి రామన్న, శ్రావణరెడ్డి,తేజావత్ సోమన్న,సీత వెంకన్న,సీత వీరబద్రం,సీత అంజి, తేజావత్ రవి,గుండెపూడి భగవంతచారి,రాచకొండ రామన్న,పాశం వీర రెడ్డి, మేస్త్రి వెంకన్న,యసారపు గణేష్,ఐలయ్య,వేల్పుల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన టీచర్ రాంబాబును సన్మానించిన మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ



కొత్తగూడ ఏప్రిల్ 08 (మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలలో పోగుళ్లపల్లిలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధుల నిర్వహించిన మర్రి రాంబాబు ఎంపిక కావడం తెలిసి మంగళవారం రోజున ఎమ్మార్సీ లో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆయనను సన్మానించారు. 2006 డిఎస్సీ లో తొలిసారిగా ఎస్జీటీ గా ఎంపిక అయి మర్రిపల్లి(లక్నెపల్లి) ప్రాధమిక పాఠశాలలో విధులు నిర్వర్తించారు. పట్టుదలతో 2012 డీఎస్సీలోనూ సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా ఎంపిక కాబడి, అపరాజుపల్లి, జల్లి జెడ్పీ పాఠశాలలలో విధులు నిర్వర్తిస్తూనే జీవో 317 లో భాగంగా పోగుళ్లపల్లి జెడిపిపి పాఠశాలకు బదిలీ అయినారు. తన ఆశయం ఉన్నతోద్యోగం కోసం.కష్టపడే తత్వం కలిగిన రాంబాబు గ్రూప్ - 2, జూనియర్ లెక్చరర్ కోసం అవిరళంగా చదివారు. 2025 జె. ఎల్. ఫలితాలలో ఎకానమిక్స్ లెక్చరర్ గా ఎంపిక కాబడి ఏటూరునాగారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియామకం అయినారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కొత్తగూడ విద్యాధికారి లక్ష్మీనారాయణ రాంబాబును ఎమ్మార్సీలో శాలువ, తన స్వరచన ఆదియోధులు పుస్తకం బహూకరించడంతో పాటు ప్రత్యేకంగా ఇప్పపువ్వు లడ్డు తినిపించారు.ఈకార్యక్రమంలో హిందీ టీచర్ కొమురయ్య, సీ ఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ సీ యు విద్యార్థులపై కేసుల ఉపసంహరణ హర్షనీయం**

**తెలంగాణ ప్రజల మీద ఉన్న అన్ని కేసులను వెంటనే ఉపసంహరించాలి**

**ఉద్యమ కారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలి**



పాలకుర్తి ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించుకున్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని తెలంగాణ ఉద్యమ అకాంక్షల వేదిక నాయకుడు పొలస సోమయ్య అన్నారు.1960 వ దశకం నుండి ఇప్పటి వరకు తెలంగాణ ప్రజల మీద గత ప్రభుత్వాలు అంటే వలసవాద చంద్రబాబు,అనేక భూటకపు కేసులను మోపాదని,తెలంగాణ ఫ్యూడల్ ప్రభువు కెసిఆర్ వలసవాదులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయకపోగా, ఇక్కడి ప్రజల మీద లక్షలాది అక్రమ కేసులు మోపి ప్రజలను రాచిరంపాన పెట్టి కుటుంబాలకు కుటుంబాలనే విధ్వంసం చేశాడని ఆయన ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పడికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజల మీద ఉన్న అన్ని కేసులను రద్దు చేసి పోరాడిన వారిని తెలంగాణ స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించి తగిన సహాయ సహకారాలను అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**నర్సరీలను పరిశీలించిన జడ్పీ సీఈవో**



భీమదేవరపల్లి, ఏప్రిల్ 08(మేజర్ న్యూస్ సూర్య):వేసవి దృష్ట్యా మొక్కల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జెడ్పీ సీఈవో విద్యాలత అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, భీమదేవరపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఆమె పరిశీలించారు. వేసవిలో మొక్కలకు ప్రతిరోజు నీటిని అందించి సంరక్షించాలన్నారు. అలాగే నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు వహించాలని, నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యల గూర్చి ఎంపీడీవో వీరేశం ను అడిగి తెలుసుకున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సురేందర్, అనంతరెడ్డి ఉన్నారు.

# ప్రతి సీనియర్ అసిస్టెంట్ బడ్జెట్ వివరాలు తెలియజేయాలి





**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,8మేజర్ న్యూస్ (సూర్య):ప్రతి సీనియర్ అసిస్టెంట్ బడ్జెట్ వివరాలు తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి సిబ్బంది కి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే జిల్లాలో ఉన్న సీనియర్ అసిస్టెంట్లకు మరియు కార్యాలయ సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రతి సీనియర్ అసిస్టెంట్ బడ్జెట్ వివరాలు తెలియజేయాలని, ఎన్ హెచ్ ఎం సిబ్బంది హాజరును ప్రతినెల విధిగా వైద్యాధికారి సంతకము, డిప్యూటీ డిఎంహెచ్ఓ సంతకమైన తర్వాత జిల్ల వైద్యారోగ్య శాఖ అధికారి సంతకం అయిన తర్వాత ఆఫీసులో సబ్మిట్ చేయాలని, ప్రతినెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశంలో సీనియర్ అసిస్టెంట్లు పాల్గొనాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాలి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు



**-జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహస్వామి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8,మేజర్ న్యూస్ (సూర్య): బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ కొందరికో సంబంధించిన వ్యక్తి కాదని, ప్రపంచంలోని అందరికీ చెందిన వాడని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థపరులు తమ సుఖం కోసమే జీవిస్తారని, సామాన్యులు తమ కుటుంబ సంక్షేమం కోసమే మనుగడ సాగిస్తారని, మహనీయులు మాత్రం సమాజ కళ్యాణం కోసం తమ జీవితాన్ని అర్పిస్తారన్నారు. అట్టి మాన నీయులైన మహనీయుల జీవిత చరిత్రలు సామాన్యులకు, ముఖ్యంగా యువతి, యువకులకు మార్గదర్శకాలని, ఈ ప్రపంచానికి మానవత సుగందాలు పంచిన జ్ఞాన సూర్యుడైన గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బాల్య దశలోనే చదివి ఆయనను ఆదర్శంగా స్వీకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేటి మానవతా మూర్తిగా మరియు విజ్ఞాన జ్యోతిగా, భాషకందని త్యాగశీలిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ,భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతరత్నగా ప్రపంచంలోనే మొదటి మేటి మేధావిగా బోధిసత్వనిగా, నవబుద్ధునిగా వెలుగొంది ఎందరికో ఆదర్శ ప్రాయుడు అయినాడని అన్నారు. ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్క దళితుల లేదా భారత పీడిత ప్రజల విమోచకుడే కాదు ఆయన ఆఫ్రికా ఖండంలోని వివిధ నల్లజాతీయులకు, అమెరికాలోని ఆఫ్రో అమెరికన్లకు, ఐ రూప దేశాలలోని రోమాలకు జపాన్ లోని బురాకుమిన్ లకు ఒక స్ఫూర్తి ప్రదాత మరియు వైతాళికుడు. భారతదేశంలోని దళితుల వలెనే ఈ ప్రాంతాలలో వివక్షతకు గురి అవుతున్న నల్లజాతి ప్రజలు డాక్టర్ అంబేద్కర్ ఆదర్శ జీవితాన్ని మరియు అనితర సాధ్యమైన ఆయన ఉద్యమ చరిత్రను అధ్యయనం చేస్తున్నారనీ,ఆయన ఆలోచన విధానమే వారి ప్రగతికి సుగతికి మార్గదర్శకమని నమ్మి ముందుకు సాగుతున్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వ్యాసరచన పోటీల సమన్వయకర్త వెనగంటి శుభ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

**- తొలిరోజు విగ్రహాల శోభా యాత్ర, రెండో రోజు ప్రతిష్ఠాపన**

**- తల్లి చల్లని దీవెన ఉండాలి: ఇరిగేషన్ ఈఈ భూక్య రాములు**

మరిపెడ,ఏప్రిల్ 08,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ములమర్రి తండా పరిధిలోని భూక్య తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ, మునిరాజుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మంగళవారం తెల్లవారు జామున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా నిర్వహించారు. అనంతరం ఉదయాన్నే తండాలోని గిరిజనులు పట్టు వస్త్రాలు ధరించి బోనాలు ఎత్తుకుని తండా వీధుల వెంట సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆలయాని చేరుకున్నారు.అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా తండాకు చెందిన ఇరిగేషన్ ఈఈ భూక్య రాములు మాట్లాడుతూ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దీవెన సర్వజనులపై ఉండాలని, తల్లి చల్లని చూపులతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ భూక్య రాములు జానకి దంపతులు,భూక్యా



వెంకన్న అనిత దంపతులు,మంచా, మధుకర్,నరేష్,సురేష్, గణేష్,వెంకన్న,రమేష్, ఉదయ్ కిరణ్,రవీందర్, రాములు,హార్జీ,మంగమ్మ, హేమ్లా,భీమ్లా,వెంగళ, నాగేశ్వరరావు,భూక్యా , తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్స్ కార్యక్రమాలుజిల్లాలో ముందంజలో ఉంచాలి

### -జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి



మహబూబాబాద్, ఏప్రిల్ 8,మేజర్ న్యూస్ (సూర్య):నేషనల్ హెల్త్ మిషన్స్ కార్యక్రమాలుజిల్లాలో ముందంజలో ఉంచాలనిజిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి అన్నారు.మంగళవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందితో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్స్ కార్యక్రమాలు జిల్లాలో ముందంజలో ఉంచాలని, ప్రోగ్రామ్స్ అన్నింటినీ ఆన్లైన్లో అప్డేట్ చేయాలని, హెచ్ ఎం ఎస్ లో అప్లోడ్ చేసిన వివరాలను సరిచూసుకోవాలని, ఈ హెచ్ఎంఐఎస్ లో ప్రైవేటు, గవర్నమెంట్ వివరాలను పొందపరిచేలాగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం,డాక్టర్ లక్ష్మీనారాయణ డిపిఎం నీలోహన, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, రామకృష్ణ, డీడియం సోమచ్ రాజ్ కుమార్, డీఈఓ లందరూ కూడా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రేణుకా ఎల్లమ్మ ప్రతిష్ఠాపన వేడుకలు



మరిపెడ,ఏప్రిల్ 08,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం కూకట్ చెట్టు తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామ దేవతలైన రేణుకా ఎల్లమ్మ- మునిరాజు విగ్రహాల ప్రతిష్ఠాపన మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మ-మునిరాజు విగ్రహాలను గ్రామంలోని పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.బంజారులు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు.తండాలోని బంజార మహిళలు బోనాలతో పురవీధుల్లో శోభ యాత్రగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. పాడి పంటలతో చల్లంగా చూడుతల్లి అంటు గ్రామ దేవతలకు యాటలను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో భూక్య రఘు, భూక్య వీరన్న,రమేష్, రవీందర్,హరిసింగ్,వాల్య, భావుసింగ్,శంకర్, వాంకుడోతు వెంకన్న, రాములు,ధరావత్ రామకృష్ణ,తేజావత్ హచ్చు, భూక్య మధు,వాచ్య,శంకర్, భాష్య,వాసు,లాల్య,బాల, వీరన్న,రాజు,బిచ్చ,పాచ్యా, శ్రీను,నాగేశ్వర్రావు, ధరావత్ చందా,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు తిరుపతి పాల్గొన్నారు.

# భూపాల్ నాయక్ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ





పరివార్ మండల కోఆర్డినేటర్ రవి నాయక్

దంతాలపల్లి,ఏప్రిల్ 8 ( సూర్య న్యూస్): దంతాలపల్లి మండలం కేంద్రంతో పాటు పెద్దముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి అనాథ ఆశ్రయంలో,ఆగాపేట గ్రామాల్లో మంగళవారం కిసాన్ పరివార్ అధినేత, యువ దళపతి నానావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను దంతాలపల్లి మండల కోఆర్డినేటర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పెద్దముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి అనాథ శరణాలయంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి,పక్కనే ఉన్న ఆగాపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కిసాన్ పరివార్ సేవా సంస్థను ఏర్పాటు చేసి,భూపాల్ నాయక్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని,గతంలో రైతులు, ఉపాధి హామీ కూలీలు,,ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యల పరిష్కారం కొరకు ముందు వరుసలో నిలబడ్డారని,పల్లెల్లో పలకరింపు అనే కార్యక్రమాన్ని చేపట్టి జన్మదిన రోజున వృద్ధులకు, ఉపాధి హామీ కూలీలకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో కూడా పేదల పక్షాన నిలబడి,నిరుపేదల అభివృద్ధి కొరకు కృషి చేస్తారని అన్నారు.కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, యాకుబ్ నాయక్,మల్లెపాక మధు,ధర్మారపు సందీప్,సంజీవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం పై అంచనా వేసిన వ్యవసాయ అధికారులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాలలో సోమవారం రాత్రి అకాల వర్షం తో ప్రకృతి వైపరీత్యాలు, ఈదురు గాలులు మరియు వడగండ్ల వాన వలన సంభవించిన పంట నష్టంను వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేసి నట్లు జిల్లా వ్యవసాయధికారి ఎం. విజయ నిర్మల తెలిపారు.ఈదురు గాలులు మరియు వడగండ్ల వాన వలన రైతులు1685 కి గాను వరి పంట 2686 ఎకరాలు, 71మంది రైతులకు గాను మొక్కజొన్న 130 ఎకరాలు, 140 మంది రైతులకు మామిడి 473 ఎకరాలు, ఇద్దరు రైతులకు బొప్పాయి 5 ఎకరాలు సపోట 4 ఎకరాలలో నష్టం వాటిల్లినట్లు అధికారుల ద్వారా ప్రాథమిక అంచనా వేశారు.మహబూబాబాద్ మండలం లో నిన కురిసిన అకాల వర్షం వడగండ్ల వాన ఈదురుగాలికి నష్టపోయిన వరి పంటను ఇందిరానగర్ గ్రామపంచాయతీలో వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎన్ తిరుపతిరెడ్డి పరిశీలించారు. అకాల వర్షానికి పంట నష్టం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట నష్ట వివరాలు పై అధికారులకు నివేదికలను పంపిస్తున్నాట్లు ఏ ఓ తెలిపారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకులతో రామన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థినీలు

శాయంపేట, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ సూర్య : గత 18 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థులకు నవోదయ, సైనిక్, టీజీ గురుకుల సెట్ లలో సీట్లు సాధించడంతోపాటు మండల, జిల్లా స్థాయిలో ఉన్నత స్థానాన్ని కైవసం చేసుకోవడం మండలం లోని కొప్పుల గ్రామ రామన్ కాన్సెప్ట్ స్కూల్ కే సాధ్యం.ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయి ర్యాంకులతో అత్యుత్తమ ఫలితాలు కనబరిచి ప్రభంజనం సృష్టించడం రామన్ కాన్సెప్ట్ స్కూల్ కే దక్కింది. నామని నిత్య శ్రీ, దిండిగాల జీవిక, బండారి వాసుదేవ్, బండారి సంజీవ్ కుమార్,ఆరె హర్షవర్ధన్, పొన్నం నిత్య శ్రీ, పల్నాటి కీర్తన, సామల జెయవర్మ, బండారి శాత్వికలు ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకులు సాధించి నవోదయ, సైనిక్, టీ జీ గురుకులాలలో సీటు సంపాదించుకున్నారు.సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు డైరెక్టర్ కల్లెపు సమ్మయ్య, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ మా పాఠశాలలో చదివి స్టేట్ ర్యాంకులు కొట్టి గురుకులాలలో సీటు సంపాదించి మా పాఠశాలకు మంచిపేరు తెచ్చిన విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలు అధిరోహించి కన్న వారికి, గురువులకు, కన్న ఊరికి మంచిపేరు తీసుకొస్తారని ఆశిస్తున్నామని అన్నారు.మాకు సహకరించిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.



## రికార్డులు పరిశీలించిన డిపిఓ

తరిగొప్పుల ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ (సూర్య) రికార్డులన్నీ పారదర్శకంగా ఉండాలని జనగామ జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప అన్నారు తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ నిర్వహించారు అనంతరం వారు గ్రామపంచాయతీ రికార్డును పరిశీలిస్తూ ప్రతి రికార్డు పారదర్శకంగా ఉండాలని లేనియెడల చట్టపైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు



## నేడు మాకులలకు ప్రభుత్వ విప్ రాక



మరిపెడ,ఏప్రిల్ 08,మేజర్ న్యూస్(సూర్య):నేడు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఉప ఆలయం మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఉదయం 9 గంటలకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మరిపెడ స్పోర్ట్ ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు

## బాలవికాస జలదానం కార్యక్రమం అభినందనీయం

**- జలదాత ఉడుగుల ఐలయ్య**

**- ఏకశిలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటి రాములు..**





దంతాలపల్లి ఏప్రిల్ 08( సూర్య న్యూస్)మండలంలోని పెద్ద ముప్పారం గ్రామం జన వికాస ఆధ్వర్యంలో ఉడుగుల ఐలయ్య చలివేంద్రం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఏకశిలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటిరాములు హాజరై మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారుల కోసం జన వికాస ఆధ్వర్యంలో ఊడుగుల ఐలయ్య పెద్ద మనసుతో ఆలోచించి వారి అబ్బాయి ఊడుగుల సంతోష్ జ్ఞాపకార్ధంగా జల దానం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అన్ని దానాల కెల్లా మంచినీళ్ల దానం గొప్పదనీ ఎండా కాలంలో మంచినీళ్ల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ జల దానం ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలియజేశారు. రోడ్డు ప్రక్కల వాళ్ళు ఎవరిని నీళ్లు అడగాలన్న ఇబ్బంది పడకుండా ఇలాంటి జలదానాల కార్యక్రమాలు పెట్టడం కృతజ్ఞతలు తెలుపుకుంటూ ప్రజలందరూ చాలా సంతోషపడ్డారు. ప్రజల అవసరాల మేరకు చాలా ఉపయోగపడుతుందనితెలిపారు. జన వికాస చేసే కార్యక్రమాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ మార్గం శోభారాణి చిలకమర్రి యాకలక్ష్మీ,విలేజి లీడర్లు ఊడుగుల గంగమ్మ,తుమ్మ నాగలక్ష్మి,బండి సునీత,సెగ్గం బిక్షమమ్మ,సభ్యులు లీడర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అవమానం తాళ లేక వ్యక్తి ఆత్మ హత్య.

**కురవి ఎస్సై గండ్రాతి సతీష్.**

కురవి ఏప్రిల్8 మేజర్ న్యూస్ (సూర్య):అవమానం తాళ లేక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం కురవి మండలం నేరడ శివారు కాకుల బోడు తండాలో చోటు చేసుకుంది. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకులబోడు తండా గుగులోత్ కిషన్ తన అవసరాల నిమితం అదే తండాలో ఉన్న తన సొంత బావ అయినా హార్య కు నాలుగు సంవత్సరాల క్రితం తనకున్న 6 ఏకరాల్లో 30 గుంటలు 15 లక్షలకు భూమి అమ్మినాడు. కిషన్ రెండో బిడ్డ పెళ్లికి డబ్బులు అవసరం ఉండి మూడెకరాల అమ్మకానికి చూస్తుండగా తన బావ హార్య మరియు అతని కొడుకు సుమన్ నువ్వు అమ్మితే తమ 30 గుంటలు భూమి కూడా కలుపుకొని అమ్మాలి లేనియెడల తాము అప్పుగా ఇచ్చిన డబ్బులు కట్టి భూమి అమ్ముకోవాలని, అప్పటి వరకు భూమి అమ్మనివ్వమని ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఇదే విషయమై తేదీఏప్రిల్ 6,2025రోజున తండా పెద్ద మనుషుల సమక్షంలో



మాట్లాడుతుండగా హరియా,తన భార్య హోచి వారి కొడుకు సుమన్ గొడవపడి తిట్టడం,చెప్పులతో, కాళ్లతో కొట్టగా అవమానం భరించలేక ఏప్రిల్ 8 2025 మంగళవారం రోజుఉదయం 09 గంటలకి తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని కిషన్ ఆత్మ హత్య చేసుకున్నాడ ని తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరిలించారు. మృతురాలి భార్య కౌసల్య పిర్యాదు మేరకు మృతికి కారణమైన ముగ్గురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

# పద్మశాలీల్లో రాజకీయ చైతన్యం రావాలి










**- రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్**

**- సమస్యల సాధన కోసం సంఘటితం కావాలి**

**- శాయంపేటలో పద్మశాలి కులస్తుల బైకు ర్యాలీ**

**- నూతన కమిటీల నియామకం,ప్రమాణ స్వీకారం**

శాయంపేట, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ సూర్య :పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఒక రాజకీయ రంగంలో వెనుకబాటుతనం ప్రదర్శిస్తున్నారని పద్మశాలి కులస్తుల రాజకీయ చైతన్యం రావాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ అన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో కేంద్రంలో గల చేనేత సహకార సంఘం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మండల కమిటీతోపాటు, యువజన, మహిళా విభాగం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకొని నూతన సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థాయిలో పోటీకి పద్మశాలి కులస్తులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోని పద్మశాలి కులస్తులకు శాయంపేట మండలం ఆదర్శంగా నిలుస్తుందని, ఇక్కడ ఇప్పటికి ఆరు పర్యాయాలు సర్పంచ్గా పద్మశాలి కుల గెలవడం గొప్ప విషయం అని గుర్తుకు చేశారు. ఐక్యంగా ఉంటే అన్ని సాధించుకోవచ్చుని, పద్మశాలిల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆ దిశగా సంక్షేమ పథకాలను అమలు చేస్తాను డిమాండ్ చేశారు. అనంతరం పద్మశాలి కులస్తులు డిజె సౌండ్ తో ప్రధాన రహదారి వెంట బైకు ర్యాలీ తీస్తూ పద్మశాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్, యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మంత్రి రమేష్ బాబు, పసినూటి బిక్షపతి, బాసని రవి, వలసదాసు చంద్రమౌళి, కుసుమ శరత్ బాబు, బూర లక్ష్మీనారాయణ, మామిడి శంకర్ లింగం, రంగు ఆనందం, దిడ్డి ప్రభాకర్, బాసని వెంకటపతి, కల్పన, రాణి, పద్మ, శాంత, రవి, ప్రకాష్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



శాయంపేట, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన బండారి మణికంఠ బాసరలోని శ్రీ వేద భారతి విద్యాపీఠంలో విద్యనభ్యసిస్తూ కరెంట్ షాక్ కు గురై ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ మంగళవారం మణికంఠ తల్లిదండ్రులు బండారి రాజేందర్, కవితలను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సహాయంగా 2000 రూపాయలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పద్మశాలి కులం తరపున అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల అధ్యక్షుడు వంగరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి సామల ధనుంజయ,గ్రామ శాఖ అధ్యక్షుడు బాసని ప్రకాష్,ఉపాధ్యక్షుడు తుమ్మ ప్రభాకర్, సహాయ కార్యదర్శి బాసని నవీన్,యువజన విభాగం మండల అధ్యక్షుడు బాసని సాయి తేజ,యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టిముక్కుల సుమన్, పద్మశాలి కులస్తులు బాసని మార్కండేయ,చిందం రవి, వనం దేవరాజు,వలుపదాసు వెంకటరమణ,కదారి చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు

### జిల్లా పంచాయతీ అధికారి స్వరూప



తరిగొప్పుల ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తే సహించేది లేదని జిల్లా పంచాయతీ అధికారి స్వరూప అన్నారు తరిగొప్పుల మండలంలోని అంకుషపూర్ గ్రామంలో ఇటీవల ప్రభుత్వ భూములలో కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు అనే విషయంపై వారు తనిఖీ చేస్తున్నట్లు వారు తెలిపారు అట్టి కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎంపీ ఓ మాలతి గ్రామ పంచాయితి కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

### విమల. ఏపీవో విద్యావతి



నడికుడ ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ సూర్య: గ్రామాలలో గ్రామపంచాయతీ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీలలో 100% మొక్కలు జర్మినేషన్ వచ్చేలా పంచాయతీ అధికారులు చూసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల అన్నారు. మంగళవారం నడికుడ మండలం కంటత్మకూర్ నర్సరీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల మండల ప్రోగ్రాం అధికారి విద్యావతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ అధికారులకు సూచనలు ఇచ్చారు నర్సరీలలో లోకల్ సీడ్స్ వేసి మొలకెత్తి జర్మినేషన్ వచ్చేలా నీరు పట్టాలని 100% మొక్కలు బతికుండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి శ్రీ మరియు మనసేవక్ తదితరులు పాల్గొన్నారు

# -పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి.

# -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.

కురవి ఏప్రిల్8 మేజర్ న్యూస్ (సూర్య):కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను ఒకేసారి 50 రూపాయలు పెంచగా, పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కురవి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గృహ వినియోగదారులు వినియోగించే సిలిండర్ ధర 50 రూపాయలు పెంచడం తో రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలు, మరో పదకొండు లక్షల మంది ఉజ్వల లబ్ధిదారుల పై కూడా ఈ ఆర్థిక భార ప్రభావం పడుతుందని, ఆయన అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమరులు ధరలు భారీగా తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను ఇష్టా రీతిగా పెంచుకుంటూ ప్రజలకు కలిగే ప్రయోజనాన్ని కేంద్ర ప్రభుత్వమే తన ఖాతాలో వేసుకుంటుందని ఆయన అన్నారు. 2014తో పోల్చితే అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు 41% మేర తగ్గిన తరుణంలో ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించడానికి బదులు రెండు రూపాయల చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని




పెంచడాన్ని ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, నిలిగొండ నాగేశ్వరరావు, బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ.





పరకాల రూరల్ ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ సూర్య:కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులు తీసుకున్న ప్రతిగీతా కార్మికుడు ఉపయోగించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ కోరారు. మంగళవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో సేఫ్టీ మోకుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ హాజరై పరకాల నియోజకవర్గ గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మొకుల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికులకు ప్రభుత్వం సరైన బడ్జెట్ కేటాయించాలని, గీతా వృత్తి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు డిడి డైరెక్టర్ రామ్ రెడ్డి, రవి కుమార్, అందే రవి, రజిని కాంత్, భానుచందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మోడెం రాజేందర్ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, కారంగుల రవి గౌడ్, ట్రైనర్లు గునిగంటి బుచ్చి రాములు, తడక వేణు, కామారెడ్డి పల్లె గ్రామ సొసైటీ అధ్యక్షులు చిర్ర సాంబయ్య గౌడ్, మాజీ సర్పంచ్, చిర్ర భద్రయ్య గౌడ్ వివిధ గ్రామాల గీతా కార్మికులు పాల్గొన్నారు.

## సంఘ్ లోకో రన్నింగ్ బ్రాంచ్

## నూతన కార్యవర్గ సెక్రటరీగా రవి నియామకం

### -సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

### లోకో రన్నింగ్ బ్రాంచ్.

### చైర్మన్ గా పాక రాజ్ కుమార్.

కాజీపేట, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్ సూర్య )సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ లోకో రన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీ, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీగా పనిచేసిన చింత మురళి పదవీ విరమణ పొందడంతో సంఘ్ జనరల్ సెక్రెటరీ డా.మర్రి రాఘవయ్య, ఆ స్థానాన్ని భర్తీ చేస్తూ రైల్వే అధికారులకు కో ఆప్షన్ లెటర్ పంపడంతో, అధికారులు నూతన కార్యవర్గానికి సంబంధించిన ఎన్నిక పత్రాన్ని మంగళవారం రోజున విడుదల చేశారు. సంఘ్ కాజీపేట లోకో రన్నింగ్ బ్రాంచ్ నూతన సెక్రటరీగా కే రవి, బ్రాంచ్ చైర్మన్ గా పాక రాజ్ కుమార్, వర్కింగ్ చైర్మన్ గా సుధాకర్, ట్రెజరర్ గా జి.లక్ష్మీనారాయణ ను నియమించారు.నూతనంగా ఎన్నిక కాబడిన సెక్రటరీ కే.రవి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ బాధ్యతలు అప్పజెప్పిన జనరల్ సెక్రెటరీ రాఘవయ్య కి, డివిజనల్ సెక్రెటరీ ప్రభు రాజు కి ధన్యవాదాలు తెలియజేశారు. చైర్మన్ పాక రాజ్ కుమార్ మాట్లాడుతూ నూతన బాధ్యతలు మమ్మలను ఎంతో ఉత్తేజితులను చేశాయి, ఈ బాధ్యతలతో



రైల్వే కార్మికులకు మరింత సేవ చేసే అవకాశం దక్కిందని, కార్మికుల అభ్యున్నతికి పోరాడుతామని, సంఘ్ కార్యకలాపాలను ప్రతి కార్మికునికి చేరువ చేస్తామని ఈ అవకాశాన్ని ఇచ్చిన జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య కి, జాయింట్ జనరల్ సెక్రటరీ భరణి భాను ప్రసాద్ కి, డివిజన్ సెక్రెటరీ ప్రభు రాజు కి, డివిజనల్ ప్రెసిడెంట్ కొత్త మురళీకృష్ణకి, సంఘ్ కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హనుమాన్ భక్తులకు అన్నదానం చేసిన ఎంపీడీవో.. ఆలయ చైర్మన్ మహేందర్ కు శాలువాతో ఘన సన్మానం.



పరకాల రూరల్ ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ సూర్య:పరకాల మండలం మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ దీక్ష ధరించిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు స్వయానా భక్తులకు పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నదానం చేయడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ అంభీరు మహేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## సేవలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కో-ఆర్డినేటర్ బత్తిని మహేష్



కురవి ఏప్రిల్ 8,మేజర్ న్యూస్ (సూర్య ):గర్భిణీలు, బాలింతలకు ఉచిత సేవలు అందించడానికి 102 సర్వీసు అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరు 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలని 102 మహబూబాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ బత్తిని మహేష్ కోరారు. మంగళవారం కురవి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరిగిన ఆశా కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. 102 వాహనాల ద్వారా గర్భం దాల్చినప్పటి నుంచి నెలనెలా ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్య పరీక్షల అనంతరం తిరిగి ఇంటికి సురక్షితంగా చేరుస్తామన్నారు. ప్రసవం అనంతరం సైతం తల్లీబిడ్డలను తిరిగి స్వగ్రామానికి తరలిస్తామని, 24 గంటలు 102 వాహనం అందుబాటులో ఉండి పని చేస్తుందన్నారు. జిల్లాలో రవాణా సదుపాయం లేని మారుమూల గ్రామీణ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి విరాజిత, ఏఎన్ఎం,ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శ. -కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్.



సంగెం, ఏప్రిల్ 08 ( మేజర్ న్యూస్ సూర్య) మండలంలోని మొ%శీ%ద్రాయి గ్రామానికి చెందిన సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి మాతృమూర్తి పెండ్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ మంగళవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చిర్ర సుమన్ గౌడ్, బిఆర్ఎస్ యువజన నాయకులు గువ్వ రాజేష్, పోశాల ప్రవీణ్, ఐలోని అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి రీల్స్ చేయడం ఆపేసి రియల్ లైఫ్ లోకి రావాలి





## ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి - చెక్కులు పంచకపోతే లబ్దిదారులు మండల కార్యాలయాలకు వెళ్లి తీసుకోవాలి- ప్రణవ్ బాబు

కమలాపూర్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య :- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లబ్దిదారులను ఇబ్బంది పెడుతున్నారని చెక్కులు వచ్చి నెల రోజులు అయినా ఇంకా వాటిని లబ్దిదారులకు ఇవ్వడం లేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆరోపించారు. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బిఆర్ఎస్,బిజెపి పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సరిగ్గా డేట్ అయిపోయే ముందు రోజు చెక్కులు పంచుతున్నారని నియోజకవర్గం మొత్తంలో సుమారు 200 పై చిలుకు చెక్కులు వచ్చి ఉన్నాయని పేదలకు పంచే చెక్కుల విషయంలో ఇలా చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇదే పద్ధతిని కొనసాగిస్తే లబ్ధిదారులు స్వయంగా స్థానిక మండల కార్యాలయానికి వెళ్లి చెక్కులను తీసుకోవాలని అధికారులు వారికి సహకరించాలని కోరారు. నెలరోజుల క్రితం వచ్చిన చెక్కులను పంచడానికి కూడా కౌశిక్ రెడ్డికి సమయం సరిపోవడం లేదని,రీల్స్ చేయడంలో ఉన్న దృష్టి ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా ఉండాలని అన్నారు. రీల్స్ లైఫ్ లో కాకుండా రియల్ లైఫ్ లోకి కౌశిక్ రెడ్డి రావాలని కోరారు.రాజకీయాలు పక్కన పెట్టి చెక్కుల పంపిణీ త్వరగా చేయాలని కోరారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి మానుకోవాలి





## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు భారత సమాజం క్షమించరానిది

ఆత్మకూరు, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూర్ మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం గూడెపాడ్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కోఆర్డినేటర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,

స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రఘుపతి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మండల ఉపాధ్యక్షులు కుండే కృష్ణంరాజు, చిదిరాల శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చిరంజీవి,మండల సమన్వయ కమిటీ, ముద్దం సాంబయ్య, బోరిగం సామి, కంచ రవికుమార్, గఫూర్, ఎనకతల రవీందర్, అంబాటి రాజా స్వామి, రేవూరి జైపాల్ రెడ్డి, ఏరుకొండ రవీందర్ గౌడ్, యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహిపాల్ రెడ్డి, ఓరుగంటి కర్ణాకర్ రెడ్డి,ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంగ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కృష్ణ, ఎగితే లింగన్న, బిక్షపతి, దేవేందర్,కిన్నెర చందు, లక్కర్స్ రాజు,ఏలియా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటిశుద్ధి పేరిట దోపిడీ





**విచ్చలవిడిగా వెలుస్తున్న నీటిశుద్ధి కేంద్రాలు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు**

**కానరాని బీఐఎస్ ప్రమాణాలు**

**ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లపై అధికారుల నిఘా కరువైంది**

**20 లీటర్ల నీటికి రూ.10-20**

**వరకు వసూలు చేస్తున్నారు**




దేవరుప్పుల ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్యప్రజారోగ్యాన్ని దెబ్బతీసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్లలో ఎయిర్ కండిషనర్ తో పాటు కెమికల్ ల్యాబ్ మైక్రోబయాలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్లెస్ స్టీల్ తో ఉండాలి. ఇవేకాకుండా అధికారులు ప్రతి 3 నెలలకొక్కసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్సులు ఇవ్వడం కానీ అంతకు ముందు ఉంటే కొనసాగించడం వంటివి చేస్తారు. అధికారలు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఈ నిబంధనలేవీ పాటించకుండా వాటర్ ప్లాంట్లను నెలకొల్పుతున్నారు.

**జరుగుతుందిలా..**

రంగులేని నీరు కాస్తంత తియ్యగా ఉంటే చాలు. శుద్ది నీరు తయారీ కేంద్రం నడిపేస్తున్నారు. నిబంధనల మేరకు నీటిని శుభ్రం చేయకుండానే అమ్మకాలు చేస్తున్నారు. రూ.10 పెట్టి డబ్బా నీటిని కొంటే 2 రోజుల్లోనే అందులో చిన్నచిన్న క్రీములు తయారవుతున్నాయి. అసలు ఈ నీటిని శుద్ధి చేస్తున్నారో లేదోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నీటిని శుద్ధి చేయకుండానే కొన్ని ప్లాంట్ల వ్యాపారులు నీటిని విక్రయిస్తున్నట్లు సమాచారం. సురక్షితం కాని నీటిని తాగడం ద్వారా అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని వైద్యులు చెబుతున్నారు. కలరా, టైఫాయిడ్, పచ్చ కామెర్లు, మూత్రపిండ వ్యాధులు, చర్మ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశముంది.

**రక్షణ కవచాలతో..**

ప్లాంట్లోని కార్మికులు తమ చేతులకు స్పిరిట్ రాసుకొని గ్లాస్ తొడుక్కొని పనిచేయాల్సి ఉంటుంది. శరీరానికి ఆప్రాన్లను ధరించాలి. అయితే ఇవేవీ ప్లాంట్లలో కనిపించవు. ఖరీదైన పరికరాలను సమకూర్చడంలో యాజమాన్యాలు నిబంధనలకు తిరోధకలిస్తున్నాయి. సాధారణ జలాన్ని శుద్ధ జలంగా మార్చే ప్రక్రియలో పలు దశల్లో నిర్వహిస్తున్న పరీక్షలు సక్రమంగా లేకుంటే అనార్థాలు తప్పవు.

**తయారు చేయాల్సిన పద్ధతి**

ముందుగా బోరులో నీటిలో ట్యాంకులోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తరువాత శాండ్ ఫిల్టర్లో శుభ్రం చేయాలి. తరువాత కార్బన్ ఫిల్టర్స్, మైక్రాన్ ఫిల్టర్స్లో శుభ్రం చేసి రివర్స్ అస్మాసిస్ చేయాలి. మినరల్స్ను జతచేసి ఓజోనైజేషన్ జరపాలి. ఆల్ట్రా వైయోలెట్ రేడియేషన్ ద్వారా శుద్ధిచేసి నమూనాలు తీయాలి. నమూనాలను మైక్రోబయాలజీ, కెమిస్ట్ ప్రయోగశాలల్లో పరీక్షించాలి. ఆ తరువాత క్యాన్లలోకి, బాటిళ్లలోకి తీసుకోవాలి.

**ఫిర్యాదు చేయండిలా..**

ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్ లపై ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టేషన్ యాక్ట్ 1954 ప్రకారం కేసులు నమోదు చేయాలి. 3 నెలలకొక్కసారి ప్లాంట్లను తనిఖీ చేసి గుర్తింపులేని వాటిని రద్దు చేసేలా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్లకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.

**నిబంధనలకు విరుద్ధంగా..**

వాటర్ క్యాన్లు ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. నీటిని శుభ్రపరుస్తున్న ఆనవాళ్లు కనబడడం లేదు. అపరిశుభ్రంగా ఉన్న క్యాన్లలోనే నీటిని పడుతున్నారు. వాహనాల్లో నీటిని తరలించేటప్పుడు వాటర్ డ్రమ్ములకు, క్యాన్లకు ఎండ తగలకుండా టార్పాలిన్ పట్టతో ప్రత్యేక ఏర్పాటు చేయాలి. కానీ ఇవేవి పట్టడం లేదు.

-ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అనుమతిలేని నీటిని వాడుతున్నారు.

- క్యాన్లపై తయారీ కేంద్రాల చిరునామాలు, ఫోన్ నెంబర్లు ప్రచురించడం లేదు.

-అధికారులు ఈ నీటి నమూనాలను సేకరించి పరీక్షా కేంద్రాలకు పంపడం లేదు.

-అధికారుల తనిఖీలు లేవు ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదు.

**సమతుల్యత ఉండాలి**

నీటిలో ఉండాల్సిన ఖనిజాలు, నీటి పరిణామానికి సమతుల్యంగా ఉండాలి. మోతాదు మించితే వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. మెగ్నిషియం, బేరియం, అల్యుమినియం తదితర ఖనిజాల స్థాయి ఎక్కువైతే రోగాలు సంభవిస్తాయి. సాధారణ నీటిని శుద్ధజలంగా మార్చే ప్రక్రియ పక్కాగా జరగాలి. నీటి ఆమ్ల స్వభావ పరీక్షలకు సంబంధించి కనీష్ట స్థాయి లేకుంటే అల్సర్లు వివిధ రకాలైన రోగాలు సంభవిస్తాయి.